# మోహన్‌బాబు అరెస్ట్‌కు రంగం సిద్ధం?

## అల్లు అర్జున్ అరెస్ట్‌తో.. చర్చనీయాంశంగా మారిన పహాడీషరీఫ్ కేసు

సిటీబ్యూరో, డిసెంబర్ 13 (నమస్తే తెలంగాణ): సినీ నటుడు మోహన్‌బాబును అరెస్ట్ చేసేందుకు రాచకొండ పోలీసులు రంగం సిద్ధం చేసినట్లు తెలిసింది. ఇందు కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపినట్లు ప్రచారం జరుగుతుంది. జల్‌పల్లిలోని మోహన్‌బాబు ఇంటి వద్ద మీడియా ప్రతినిధులపై జరిగిన దాడి ఘటనలో పహాడీషరీఫ్ ఠాణాలో మోహన్‌బాబుపై హత్యాయత్నం కేసు నమోదైంది. ఈ కేసులో మోహన్‌బాబు ముందస్తు బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలోనే శుక్రవారం హైదరాబాద్ పోలీసులు సినీ నటుడు అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడం, ఆయనకు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడం హాట్ టాపిక్‌గా మారింది. ఇంతలోనే మోహన్‌బాబును కూడా పోలీసులు అరెస్ట్ చేసేందుకు రంగం సిద్ధం చేశారంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. అల్లు అర్జున్‌ను.. కేసు హైకోర్టులో ఉండగానే పోలీసులు అరెస్ట్ చేశారు. తనను కూడా పోలీసులు ఎప్పుడైనా అరెస్ట్ చేసే అవకాశముందని భావించి మోహన్‌బాబు తన జాగ్రత్తలో ఉంటాడని చర్చ జరుగుతుంది. ఈ విషయంపై రాచకొండ పోలీసులు ఎవరు స్పందించలేదు.

# నేడు జాతీయ లోక్ అదాలత్

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, డిసెంబర్ 13(నమస్తే తెలంగాణ) : ప్రతీ మూడు నెలలకోసారి నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌ను శనివారం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు హైదరాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అరుణకుమారి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సికింద్రాబాద్, మనోరంజన్ కోర్టు కాంప్లెక్స్, నాంపల్లి కోర్టులోని అన్ని కోర్టుల్లో రాజీ చేసుకునేందుకు వీలుండే కేసులను తొలగించుకునే సువర్ణావకాశమని తెలిపారు. సంబంధిత పోలీసు స్టేషన్లను సంప్రదించి ఇరువర్గాలకు చెందిన కక్షిదారులు రాజీ చేసుకోవచ్చున్నారు. చెక్ బౌన్స్, ఎక్సైజ్, వివాహ సంబంధ, రోడ్డు ప్రమాదాలుకు చెందిన కంపౌడబుల్ సెక్షన్ల కింద నమోదైన కేసులను తొలగించుకునేందుకు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. మెజిస్ట్రేట్లు, పోలీసు అధికారులు, పీపీలు, కోర్టు సిబ్బంది కక్షిదారులకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించనున్నట్లు వివరించారు. కక్షిదారులకు మధ్యాహ్న భోజన వసతితో పాటు తాగునీరు అందించేందుకు వసతుల్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో కేసుల పరిష్కారానికి న్యాయవాదులు సహకరించాలని కోరారు.

# అనుమానమే పెనుభూతం

## ఉన్మాదిగా మారిన భర్త సిరాజ్

### భార్య, రెండేండ్ల కుమారుడిని హత్య చేసి.. తాను ఆత్మహత్య

### అనాథగా మారిన పెద్ద కుమారుడు అలీజాన్


హెలియా(ఫైల్)


హైజాన్(ఫైల్)


సిరాజ్ అలీ(ఫైల్ )

సుల్తాన్‌బజార్,డిసెంబర్ 13: అనుమానమే పెనుభూతమై ఓ కుటుంబాన్ని బలి తీసుకుంది. చివరకు ఐదేండ్ల చిన్నారిని అనాథగా మార్చింది. భార్యకు మరో వ్యక్తితో వివాహేతర సంబంధం ఉందన్న తీవ్ర అనుమానంతో విచక్షణ కోల్పోయిన భర్త భార్య గొంతు కోసి, రెండేండ్ల కుమారుడి గొంతు నులిమి హత్య చేశాడు. అనంతరం తానూ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ హృదయ విదారక ఘటన బేగంబజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం తెల్లవారు జామున మూడు గంటల సమయంలో చోటు చేసుకుంది. అబిడ్స్ ఏసీపీ చంద్రశేఖర్, బేగంబజార్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్ కథనం ప్రకారం... ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం ఫిరోదాబాద్‌కు చెందిన ఎండీ సిరాజ్ అలీ(40) 7 ఏండ్ల క్రితం బతుకు దెరువు కోసం నగరానికి వచ్చి బేగంబజార్ తోప్‌ఖానా ప్రాంతంలో ఓ అద్దె ఇంట్లో ఉంటున్నాడు. ఉద్యోగ రీత్యా బ్యాంగిల్ దుకాణంలో పని చేస్తున్నాడు. కాగా 2017లో ఎండీ సిరాజ్ అలీకి హేలియాతో వివాహమైంది. వారికి అలీజాన్(5), హైజాన్(2) ఇద్దరు పిల్లలు. కాగా భార్యా పిల్లలు ఉత్తర్‌ప్రదేశ్‌లోని సొంత గ్రామంలో ఉంచి తాను మాత్రం నగరానికి వచ్చి దుకాణంలో పనిచేసి రెండేళ్ల కోసారి ఊరికి వెళ్లి వచ్చేవాడు. కాగా ఈ యేడాది నవంబర్‌లో ఊరికి వెళ్లిన సిరాజ్ డిసెంబర్ 10న తన భార్య,పిల్లలను నగరానికి తీసుకొచ్చి ఓ ఇంటిని అద్దెకు తీసుకొని అందులో ఉంచాడు. సిరాజ్ గురువారం రాత్రి భార్యతో గొడవపడ్డాడు. ఈ క్రమంలో సిరాజ్ ఉన్మాదిగా మారి శుక్రవారం ఉదయం 3 గంటల సమయంలో భార్య హేలియాను కత్తితో గొంతు కోసి చంపాడు. తన రెండేళ్ల కుమారుడు హైజాన్‌ను గొంతు నులిమి హత్య చేశాడు. అనంతరం హిందీలో సూసైడ్ నోట్ రాసి తాను ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్యహత్య చేసుకున్నాడు.

ఇదిలా ఉండగా తెల్లవారు జామున 4 గంటల సమయంలో నిద్ర లేచిన పెద్ద కుమారుడు అలీజాన్ తల్లి హేలియా రక్తపు మడుగులో పడి ఉండటాన్ని చూసి తీవ్రంగా భయపడి పై పోర్షన్‌లో నివాసం ఉండే వారికి సమాచారం అందించాడు. దీంతో స్థానికులు అక్కడికి చేరుకునే సరికి సిరాజ్ ఉరివేసుకొని కనిపించడంతో పాటు హేలియా రక్తపు మడుగులో పడి ఉంది. వెంటనే 100కు కాల్ చేసి సమాచారం అందించారు. దీంతో రంగంలోకి అబిడ్స్ ఏసీపీ చంద్రశేఖర్, బేగంబజార్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని క్లూస్ టీంతో అన్ని ఆధారాలను సేకరించిన అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. భార్యపై అనుమానంతోనే హత్య చేసి ఉంటాడని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. సూసైడ్ నోట్‌లో సిరాజ్.. తల్లి దండ్రులారా నన్ను క్షమించండి.. తాము చనిపోయిన అనంతరం తమ మృతదేహాలను స్వస్థలానికి తీసుకెళ్లాలని పేర్కొన్నట్లు తెలిపారు. ఈ ఘటనపై సిరాజ్, హేలియా కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం ఇచ్చారు. పోస్టుమార్టం అనంతరం సిరాజ్ సోదరుడికి మృతదేహాలను అప్పగించడంతో ఉత్తర్‌ప్రదేశ్‌లోని స్వస్థలానికి మృతదేహాలను కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు.



రాజ్‌భవన్ రోడ్‌లో జీహెచ్‌ఎంసీ ఏర్పాటు చేసిన గుడ్ విల్ స్టోర్

# గుడ్ విల్ స్టోర్‌కు తాళం

### ప్రారంభించారు..వదిలేశారు

ఖైరతాబాద్, డిసెంబర్ 13 : అవసరం లేని వాటిని ఉంచి.. కావాల్సినవి తీసుకెళ్లండంటూ ప్రచారం చేస్తూ అట్టహాసంగా జీహెచ్‌ఎంసీ ప్రారంభించిన గుడ్ విల్ స్టోర్‌కు తాళం పడింది. సోమాజిగూడ రాజ్‌భవన్ రోడ్‌లో నెక్లెస్‌రోడ్ రైల్వే స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన గుడ్ విల్ స్టోర్‌ను గత నెల 27న జీహెచ్‌ఎంసీ అధికారులు స్థానిక కార్పొరేటర్‌తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అయితే ఈ స్టోర్ నిర్వహణ మూణ్ణాళ్ల ముచ్చటగానే మిగిలిపోయింది. ఉదయం 10 నుంచి సాయంత్రం 4గంటల వరకు ఈ స్టోర్ తెరిచే ఉంచాలి. కాని కొద్ది రోజులుగా దీనిని పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో గత వారం పది రోజులుగా వేసిన తాళం తీసే నాధుడే కరువయ్యాడు. లక్షలాది రూపాయలు పోసి ప్రారంభించిన వాటిని నిర్వహించడంలో జీహెచ్‌ఎంసీ అధికారులు విఫలమయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఈ స్టోర్‌ను వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

## విద్యుదాఘాతంతో బాలుడికి గాయాలు

అబిడ్స్, డిసెంబర్ 13: గాలిపటం ఎగిరేస్తూ బాలుడు విద్యుదాఘాతానికి గురయ్యాడు. బాధిత కుటుంబ సభ్యులు, స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం... సీతారాంబాగ్ న్యూ ఇందిరానగర్ ప్రాంతానికి చెందిన ఎం. మురళి, అన్నపూర్ణ దంపతుల పెద్ద కుమారుడు ఎం.సుమంత్ (12) గోల్కొండ-2 కేంద్రీయ విద్యాలయంలో ఏడవ తరగతి చదువుతున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం తోటి స్నేహితులతో కలిసి సుమంత్ తమ భవనం మొదటి అంతస్తు పై ఎక్కి గాలి పటం ఎగిరేస్తుండగా భవనంపై ప్రమాదకరంగా ఉన్న హై టెన్షన్ విద్యుత్ తీగల్లో చిక్కుకుంది. దీంతో ఆ గాలిపటాన్ని తీసే క్రమంలో విద్యుదాఘాతానికి గురై భవనంపై నుంచి కింద పడిపోయాడు. ఈ ఘటనలో సుమంత్‌కు రెండు తొడలతో పాటు తీవ్ర కాలిన గాయాలయ్యాయి. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే బాలుడ్ని చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. ఈ మేరకు మంగళ్‌హాట్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఆత్మహత్య


నాగలక్ష్మి (ఫైల్)

మియాపూర్, డిసెంబర్ 13: భర్త వేధింపులు తాళలేక ఓ వివాహిత బలవన్మరణానికి పాల్పడిన ఘటన మియాపూర్ ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. ఆన్‌లైన్‌లో విషం తెప్పించుకుని దానిని సేవించి ఐటీ ఉద్యోగిని తనువు చాలించింది. పోలీసుల కథనం ప్రకారం... ఆంధ్రప్రదేశ్ తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ముక్కపాటి నాగలక్ష్మి(29)కి అదే జిల్లాకు చెందిన మువ్వ మనోజ్‌తో ఐదు నెలల క్రితం వివాహమైంది. మాదాపూర్ గోకుల్ ప్లాట్స్‌లో నివాసం ఉంటున్న నాగలక్ష్మి సాఫ్ట్‌వేర్ ఇంజినీరు. భర్త మనోజ్ కాంట్రాక్టర్. కొద్ది రోజులుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఆర్థిక పరమైన అంశాలపై మనోజ్ భార్యను తరచూ వేధింపులకు గురి చేస్తున్నాడు. భర్త వేధింపులు నానాటికీ అధికం కావడంతో విసిగిపోయిన నాగలక్ష్మి కొద్ది రోజుల క్రితం ఆన్‌లైన్ ద్వారా తెప్పించుకున్న విషాన్ని గురువారం రాత్రి ఇంట్లోనే తాగింది. గుర్తించిన ఇరుగు పొరుగు వారు దవాఖానకు తరలించగా...అక్కడ మృతి చెందింది. భర్త వేధింపుల కారణంగానే తమ కుమార్తె ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ క్రాంతి తెలిపారు.

# గాజులరామారంలో ఆగని భూ కబ్జాలు

### క్వారీ గుంతలను పూడ్చి మరీ నిర్మాణాలు - పట్టించుకోని రెవెన్యూ అధికారులు


గాజులరామారంలో క్వారీని పూడ్చి చదును చేసిన దృశ్యం


ప్రభుత్వ భూమిలో వెలసిన అక్రమ నిర్మాణాలు

దుండిగల్,డిసెంబర్13: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారంలో ప్రభుత్వ భూముల కబ్జాలు ఆగడం లేదు. కొద్ది రోజుల పాటు కబ్జాలకు విరామం ఇచ్చిన అక్రమార్కులు మళ్లీ నిర్మాణాల జాతర కొనసాగిస్తున్నారు. మండల రెవెన్యూ కార్యాలయానికి కూతవేటు దూరంలో జరుగుతున్నా ఈ ఆక్రమణలను అధికారులు ఎందుకు అడ్డుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అసైన్డ్ భూములను తాము కొనుగోలు చేసినట్లు పత్రాలు సృష్టిస్తున్న అక్రమార్కులు వాటి మాటున ప్రభుత్వ భూములను 80 గజాలు,60 గజాల ప్లాట్ల చొప్పున మలిచి లక్షలాది రూపాయలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి. తక్కువ ధరకు ఇండ్ల స్థలాలు లభిస్తుండటంతో పాటు కబ్జాదారులు ఏకంగా ఇండ్ల స్థలాలకు సంబంధించి నోటరీ పత్రాలు ఇస్తుండటంతో పేదలు వీరి మాయలో పడుతున్నట్లు తెలుస్తుంది. చింతల్ చెరువు ఎఫ్‌టీఎల్/బఫర్ జోన్‌లోనూ ఓ వ్యక్తి ఇదే విధంగా అమాయకుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసుకుని నోటరీలు ఇవ్వగా, వాటిని హైడ్రా కూల్చివేసిన విషయం విధితమే. రెక్కలు ముక్కలు చేసుకుని కూడబెట్టిన డబ్బులతో ఇండ్ల స్థలాలు కొనుగోలు చేసిన సుమారు 70 కుటుంబాలు రోడ్డున పడ్డాయి. సంపాదించిన డబ్బులు కబ్జాదారులకు ధారపోసినప్పటికీ ఇంటి స్థలం లేకపోవడంతో ఏమి చేయాలో తెలియని అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇంత జరిగినా భూ కబ్జాదారుల్లో వీసమెత్తు సానుభూతి కనిపించక పోగా మళ్లీ భూ ఆక్రమణలకు పాల్పడుతుండటం అనుమానాలకు తావిస్తోందంటున్నారు స్థానికులు. తాజాగా గాజులరామారంలోని దేవేందర్‌నగర్, కైసర్‌నగర్‌లోని సర్వేనంబర్ 342/1లో క్వారీగుంతను పూడ్చిమరీ స్థలాన్ని చదును చేస్తున్నా, ఆ పక్కనే రాజన్న బస్తీపేరుతో వందలాది ఇండ్లు నిర్మాణం జరుగుతున్నా.. రెవెన్యూ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. అధికారుల అండదండలు లేకుండానే అక్రమార్కులు ఇంత సాహసానికి దిగుతున్నారా...? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వాస్తవానికి సర్వే నంబర్ 342/1 ప్రభుత్వ భూమిని 338, 339గా మార్చి విక్రయాలు కొనసాగిస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. దొంగ అగ్రిమెంట్‌లను సృష్టించి, వాటిని నోటరీలుగా మలిచి పేదల నుంచి లక్షలాది రూపాయలను దోచుకుంటున్న భూ భకాసురులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. అయినా అసైన్డ్ భూముల్లో నిర్మాణాలు చేపట్టొద్దనే విషయం అటు అధికారులకు గాని, ఇటు కబ్జాదారులకు గాని తెలియని విషయమా..?అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కబ్జాలను నియంత్రించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

### క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తాం...

ఇదే విషయమై కుత్బుల్లాపూర్ తహసీల్దార్ రెహమాన్‌ను వివరణ కోరగా గాజులరామారం, దేవేందర్ నగర్, కైసర్ నగర్‌లో జరుగుతున్న భూ ఆక్రమణలు తన దృష్టికి రాలేదన్నారు.అన్నింటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. భూ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని స్పష్టం చేశారు.

# నగరంలో మరో డాప్లర్ వెదర్ రాడార్ సెంటర్

### హైడ్రా కమిషనర్ ప్రతిపాదనలకు ఐఎండి డీజీ సానుకూలం

### త్వరలోనే నగరానికి రానున్న కేంద్ర వాతావరణ శాఖ బృందం

సిటీబ్యూరో, డిసెంబర్ 13(నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో త్వరలోనే మరో డాప్లర్ వెదర్ రాడార్ సెంటర్ ఏర్పాటు కానుంది. విపత్తుల నిర్వహణపై ఫోకస్ పెట్టిన హైడ్రా నగరంలో మరో రాడార్ సెంటర్ ఉండాలంటూ ప్రభుత్వానికి ప్రతిపాదించింది. వాతావరణ సూచన, తుఫాను హెచ్చరికలు, వరద వాతావరణ సూచనలలో ఈ సెంటర్ ఉపయోగపడుతుంది. ఇటీవల ఐఎండి ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్‌కు వచ్చిన ఐఎండి డైరెక్టర్ జనరల్‌ను హైడ్రా కమిషనర్ రంగనాథ్ కలిసి నగరంలో డాప్లర్ రాడార్ సెంటర్ ఏర్పాటు ఆవశ్యకతపై చర్చించారు. వరద ముప్పులో ఉన్న హైదరాబాద్‌లో విపత్తుల నిర్వహణ సజావుగా జరగాలంటే ఇప్పుడు బేగంపేటలో ఉన్న రాడార్ సెంటర్‌తో పాటు మరో రెండు సెంటర్లు కావాలని, ప్రాథమికంగా ఒక సెంటర్‌ను ఏర్పాటు చేస్తే ఉపయోగంగా ఉంటుందని రంగనాథ్ చెప్పారు. దేశంలోని ముఖ్యమైన సెంటర్లలో రెండు కంటే ఎక్కువగా డాప్లర్ రాడార్ వెదర్ సెంటర్లు ఉన్నాయి. ముంబైలో మూడు, ఢిల్లీలో నాలుగు, బెంగళూరులో రెండు ఉండగా హైదరాబాద్‌లో మాత్రం ఒకటే ఉంది. ఆ సెంటర్ నుంచి కూడా సరైన సమాచారం రావడం లేదంటూ ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులొచ్చాయి. బేగంపేటలో ఉన్న ఈ సెంటర్ నుంచి బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మాదాపూర్, హైటెక్‌సిటీ, కొండాపూర్ వంటి కొండ ప్రాంతాలకు సరైన సమాచారం అందడం లేదని వర్షాల సమయంలో స్థానికులు అప్పట్లో సోషల్ మీడియాలో ట్రోల్ చేశారు. దీనిపై వాతావరణశాఖ అధికారులు సెంటర్ నుంచి సమాచారం కచ్చితంగానే ఉంటుందని చెబుతున్నారు.

### త్వరలోనే నగరానికి ఐఎండి బృందం..

కేంద్ర ప్రభుత్వం మిషన్ మౌసమ్ పథకం కింద రాబోయే రెండేళ్లలో దేశవ్యాప్తంగా 87 డాప్లర్ వెదర్ రాడార్‌లను ఏర్పాటు చేయబోతోంది. ఇందులో తెలంగాణలో హైదరాబాద్‌లో మరొకటి ఏర్పాటు చేయడానికి దాదాపు లైన్ క్లియర్ అయిందని సమాచారం. ఈ విషయంలో హైడ్రా బృందం బెంగళూరు పర్యటన కంటే ముందు నుంచే డాప్లర్ సెంటర్ ఏర్పాటుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజాప్రతినిధులకు నివేదికలు ఇచ్చినట్లు తెలిసింది. ఐఎండి ఉత్సవాల్లో రంగనాథ్ వాతావరణ శాఖ ప్రధాన అధికారుల దృష్టికి తీసుకెళ్లిన తర్వాత ఈ వ్యవహారం కొంత వేగం పుంజుకుందని హైడ్రా అధికారి ఒకరు తెలిపారు. ఇప్పటి వరకు దేశంలో మొత్తం 39 డీడబ్ల్యుఆర్‌లు వేర్వేరు ప్రాంతాల్లో ఉండగా ఇందులో తెలంగాణలో హైదరాబాద్‌లో ఒక్కటే ఉంది. హైదరాబాద్‌లో ప్రస్తుతం బేగంపేటలో ఉన్న సెంటర్‌తో పాటు మరొక డాప్లర్ వెదర్ రాడార్‌ను ఎక్కడ ఏర్పాటు చేస్తే బాగుంటుందన్న అంశంపై త్వరలోనే నగరానికి ఐఎండి బృందం రానున్నట్లు తెలిసింది. హైదరాబాద్‌లో మరో డాప్లర్ సెంటర్ ఏర్పాటు చేయాలంటే సుమారు రూ.100కోట్ల నిధులు అవసరమవుతాయి. కేంద్రం డీడబ్ల్యూఆర్ ఏర్పాటుకు అంగీకారం తెలిపినా రాష్ట్ర ప్రభుత్వం సెంటర్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని సూచించాల్సి ఉంటుంది. అయితే ఈ విషయంలో ఇప్పటివరకు రాష్ట్రం నుంచి ఎలాంటి సూచనలు లేకపోయినా ఎక్కడ ఏర్పాటు చేస్తే నగర ప్రజలకు అనుకూలంగా ఉంటుందో అంచనా వేయడానికి భారత వాతావరణ శాఖ నిపుణులు స్థానిక అధికారులతో కలిసి పర్యటిస్తారు.

# దొంగతనం కేసులో ముగ్గురు అరెస్ట్

బండ్లగూడ, డిసెంబర్ 13 : గచ్చిబౌలికి వెళ్తున్న వ్యక్తిని ముగ్గురు వ్యక్తులు బెదిరించి రూ.25 వేలు తీసుకున్న వారిని రాజేంద్రనగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ క్యాస్ట్రోరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... జడ్చర్లకు చెందిన ప్రదీప్ గచ్చిబౌలి అంజయ్య నగర్‌లో పాన్ షాపు నడుపుతున్నాడు. కాగా ఇటీవల ఆయన జడ్చర్ల నుంచి గచ్చిబౌలికి వచ్చే క్రమంలో ట్యాక్సీ ఎక్కాడు. బండ్లగూడ దర్గా ఖలీజ్‌ఖాన్ వద్దకు రాగానే రాజేంద్రనగర్ గోల్డెన్ హైట్స్‌కు చెందిన ముగ్గురు వ్యక్తులు నిజాం, సుశియన్ మరో వ్యక్తి కలిసి ప్రదీప్‌ను బెదిరించి రూ.25వేలు తీసుకుని పారిపోయారు. ప్రదీప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## రూ.1.96 కోట్ల డ్రగ్స్, గంజాయి దహనం


గంజాయిని దహనం చేస్తున్న ఆబ్కారీ అధికారులు

సిటీబ్యూరో, డిసెంబర్ 13(నమస్తే తెలంగాణ): వివిధ కేసుల్లో పట్టుబడిన రూ.1.96కోట్ల విలువ చేసే డ్రగ్స్, గంజాయిని ఆబ్కారీ అధికారులు రంగారెడ్డి జిల్లాలోని ఎదులపల్లిలో దహనం చేశారు. ఆబ్కారీ ఈడీ వి.బి.కమలాసన్‌రెడ్డి కథనం ప్రకారం... మహబూబ్‌నగర్ జిల్లాలోని 11ఎక్సైజ్ స్టేషన్‌లలో నమోదైన 30 కేసుల్లో పట్టుబడిన 9,558 కిలోల గంజాయి, 11 గంజాయి మొక్కలు, 16.594కిలోల ఆల్ఫోజోలం, 1.34 కిలోల డైజోఫామ్, 4.98 కిలోల హాషిష్ ఆయిల్‌ను ఎదులపల్లిలోని ప్రభుత్వ అనుమతి పొందిన జి.జె.మల్టీకా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో దహనం చేశారు. దహనం చేసిన డ్రగ్స్, గంజాయి విలువ 1,96,66,350 వరకు ఉంటుందని మహబూబ్‌నగర్ డీసీ నర్సింహారెడ్డి తెలిపారు.

## గోల్కొండ ఆస్పత్రిలో టాస్క్‌ఫోర్స్ తనిఖీ


టాస్క్‌ఫోర్స్ కమిటీకి వైద్యసేవల గురించి వివరిస్తున్న ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు

మెహిదీపట్నం, డిసెంబర్ 13 : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వ వైద్యులు కృషి చేయాలని ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పుష్ప అన్నారు. శుక్రవారం గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో వైద్య, ఆరోగ్య శాఖ టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యులు ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. అలాగే ఆస్పత్రిలోని ఆపరేషన్ థియేటర్‌లు, ఔట్ పేషెంట్ విభాగం, ఫార్మసీ తదితర ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హైద్రాబాద్ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ వెంకట్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రేపట్నుంచి శంషాబాద్‌కు పుష్పక్ బస్సులు

సిటీబ్యూరో, డిసెంబర్ 13 ( నమస్తే తెలంగాణ ) : లింగంపల్లి నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు కొత్తగా పుష్పక్ బస్సు సర్వీసులను ఈ నెల 15వ తేదీన ప్రారంభిస్తున్నట్టు గ్రేటర్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తెలిపారు. అల్విన్ ఎక్స్‌రోడ్, హాఫీజ్‌గూడ, కొండాపూర్, కొత్తగూడ మీదుగా బస్సులు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఉదయం 5:45 గంటల నుంచి బస్సులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-326609

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326601

★SLNS Jewellary Work: అన్ని బ్యాంకులు మరియు Pvt. Finance కంపెనీలలోని మీ Gold విడిపించి, ప్రస్తుత మార్కెట్ ధరకు కొనబడును. Ph: 6309617426. NT-339397

CHITS & DEPOSITS

★Regd. Chits: 5L, 10L, 15L, 20L, 25L, 50L & 1 Crore Chits. Commitment available. Contact: 8464919899. NT-326882

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715. NT-326901

మహదేవ టూర్స్

★మహాదేవ టూర్స్: కాశీయాత్ర-17/02, 02/03, ముక్తినాథ్-14/03, చార్‌ధామ్-04/05. సంప్రదించండి @ 9676637578. NT-326611

PLOT FOR SALE

★కేవలం 2 లక్షలు 121 గజాల ప్లాట్. డౌన్ పేమెంట్ 51 వేలు, EMI 6 వేలు 25 నెలలు. మహోగని మరియు అంజీరా మొక్కలతో @ నారాయణఖేడ్. 9182841420. NT-326810

★Limited Offer: కేవలం 2,75,000 రూ.లకు 121 Sq.yards (Gunta) Aleru కొలనుపాక దగ్గర 4 మామిడి చెట్లు, G + Community Free Maintain with Registration, 5 Sarees Free. Contact: 8121107121. NT-337704

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720. NT-326615

★303 Sq.yards 5 Lakhs only. Hyderabad Near Gajwel from 30 Km. pay 70% for Plot Registration Balance EMI DTCP Layout 4000 per Sq.yard. 7993746563. NT-99279

LAND FOR SALE

★TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ సైట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్. Ph: 9949165733. NT-335192

FLAT FOR SALE

★Sai Teja Challa Elite, Thukkuguda Beside HP Petrol Bunk Line, E, W, N/F 2 & 3BHK (1150 & 1895 S.Ft.), No GST & Ready to move. 8008747444 / 9010047444. New Year Offer Price. NT-327353

HOUSE FOR SALE

★Tukaram Gate, Near Rio Point Hotel, 58 Sq.yds., G+3 House for Sale @ 1.10 Cr. Negotiation. Rent Coming 28K. Contact: 9966901862 / 9246967172. NT-326911

WANTED

★హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో పని చేయుటకు "BLUE DART" కొరియర్ సంస్థకు "డెలివరీ బాయ్స్" కావలెను. Own వెహికల్ + Driving Licence must. Contact: 7287866961. NT-339206

★అజీజ్ నగర్ సమీపాన ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్‌కి సెక్యూరిటీ గార్డులు కావలెను. Q: 10th, Age: 18-45, జీతం: 14K + ఫుడ్ + వసతి. స్టేషన్ నుండి లేదా గ్రామ సర్పంచ్ నుండి క్లియరెన్స్ లెటర్ Must. M.J.Murthy, 9849079995, 7386173670. NT-339207

★ప్రముఖ పోచంపల్లి బట్టల షాపులో వర్క్ చేయుటకు అనుభవంగల సేల్స్ గర్ల్స్ కావలెను. టెంపుల్ ఆల్వాల్ ఏరియా. ఫోన్: 9059032818, 8790796437. NT-326907

★త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499. NT-338978-All

TRAINING

★ఫొటోషాప్ ఉపయోగించి ఆల్బం డిజైన్ చేయడం నేర్చుకోండి. మీ ఇంటివద్దనే ఉంటూ నెలకు 50 వేల నుండి లక్ష వరకు సంపాదించే వెడ్డింగ్ ఆల్బం డిజైనింగ్‌ను ఉపాధిగా చేసుకోండి. Ph: +91 7382075928. NT-339338

CHANGE OF NAME

★PATEL SULOCHANA, H.No. 3-135/1 Shanti Nagar, Road-4/6, Vanasthalipuram, Hyderabad-500 070, Telanganga, Qualification: Intermediate, Designations: Sr. Assistant The Executive Engineer Irrerigation Dv.No. 9, Bonagiri. Changed New Name MANDAL REDDY SULOCHANA, W/o. Linga Reddy. NT-326899

★I, JANGAM CHARAN KUMAR, S/o. Jangam Venkat Ramulu, R/o. Plot No. 56, Vattinagulapally (V), Gandipet (M), Vivekanandanagar Colony, K.V. RR-75, Hyd., TS., hereby inform that My Father Name mentioned in some documents as JANGAM VENKAT RAMULU & in some documents as VENKAT RAMULU JANGAM / J.VENKAT RAMULU / VENKATA RAMULU. All said Names pertains to the same person and My Father real Name is JANGAM VENKAT RAMULU. NT-337705

కావలెను

ప్రముఖ కంపెనీలో పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్ మరియు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఈపీఎఫ్ + ESI ఇవ్వబడును. పనిచేయు ప్రదేశం: విద్యానగర్, హైదరాబాద్. అర్హత: సెక్యూరిటీ పనిలో అనుభవం తప్పనిసరి. మీ పూర్తి బయోడేటాతో సంప్రదించండి:
9154144349/9951599513

CHANGE OF NAME

★I, Smt. MACHAVARAPU SUSHEELA, W/o. M.Nagatirumala Rao # 81-A/P 81 B, 301 Veerabhadra Residency, Papaiah Yadav Nagar, Balanagar, Hyderabad-37, T.S. that before Marriage My Surname was P.SUSHEELA, D/o. P.Krishna by virtue of Marriage on Dated 1-11-2003, under the Hindu Marriage Act and Changed My Name as MACHAVARAPU SUSHEELA the person is one and same it is true the and all purpose. NT-326898

★I, NUSRATH ALI KHAJA AHMED, S/o. Rahman Ali Khaja Abdul, R/o. 9-4-131-1/N/55, Neeraja Colony, Hyderbad-8, sworn in affidavit before Syed Faereeduddin, Dt. 10-12-2024, that My Passport (M6196093) has incorrect Father and Wife Names as RAHMAN ALI KHAJA AHMED and YASMEEN. I have Changed to the correct Names as RAHMAN ALI KHAJA ABDUL (Father) and YASMEEN ANSARI (Wife). NT-34902

LOST

★I, POTARLANKA BHASKARA RAO, S/o. P.Subba Rao, R/o. LIG-B 334, A.S.Rao Nagar, Kapra, TS-500 062. I Lost My Passport bearing No: E4962989 while traveling from A.S.Rao Nagar to ECIL on 2 wheeler. So, if anyone found, Call @ 7337458256. NT-326913

★I, AASHIYAN A K JOHN, S/o. F John Bosco, H.No. Real Plot No. 17-18, Chandragiri Colony, Tirumalagiri, Secunderabad. I Lost My Original SSC Memo March-2016, Roll No. 1636101400, Kothwal High School. I was Lost by me and spite of My best effort, I am unable to trace. If any find, Call: 9246364280. NT-326912

★I, V.VASUDEVA RAO, S/o. Late Ranga Rao, H.No. 8-3-224/8/1/1G-112, Near Yousufguda Main Road, Madhura Nagar, Sanjeeva Reddy Nagar, Hyderabad-500 038, have Last My Original Sale Deed Doct. No: 2818/2008, while travelling in Auto from L.B.Nagar to Chinthalkunta. If anyone found, please Contact: 9704874219. NT-326900

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
ఎల్.బి.నగర్, వనస్థలిపురం : 9182777209
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
మల్కాజిగిరి, E.C.I.L: 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777806
బి.ఎన్.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205